సాక్షి

# ఇన్నోవేషన్ సమ్మిట్‌లతో విస్తృత అవకాశాలు



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో అతిథులు



నృత్యం చేస్తున్న విద్యార్థిని

**డెంకాడ:** ఇన్నోవేషన్ సమ్మిట్‌ల వలన ఇంజినీర్లకు తమ సామర్థ్యాలను తదుపరి స్థాయికి తీసుకువెళ్లే విస్తృత అవకాశాలను ఏర్పడతాయని సైట్ లీడర్ సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ కె.నరేంద్ర అన్నారు. జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యను ఇలాంటి కార్యక్రమాలతో అనుసంధానం చేయడం వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. సీసీసీ సీఈఓ వి.నాగవీర్, టీసీఎస్ హెడ్ ఆఫ్ ఎంటర్‌ప్రైజస్ ఆర్కిటెక్చర్ పి.రామరాజు, వివాఖ ఇన్ఫోసిస్ డీసీ హెడ్ నర్రా సురేష్ మాట్లాడుతూ.. అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా అవకాశాలను సృష్టించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఈ సమ్మిట్‌లో గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్య, ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్, తయారీ రంగాల్లో డిజిటల్, సాంకేతిక పరిస్కారా

చేయడానికి

వినూత్న ఆలోచనలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం అతిథులను కళాశాల వైస్ చైర్మన్ పి.శ్రీనివాస రావు, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు అంజిరెడ్డి, సమ్మిట్ కన్వీనర్లు జి.ప్రకాష్ బాబు, కేవై వసంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయనగరం

✆ 9951602843

Office mail : vzmadvt@gmail.com

విశాలాంధ్ర

# లెండిలో ఘనంగా ప్రారంభమైన జాతీయ స్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్



**విశాలాంధ్ర - డెంకాడ:** లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ సమ్మిట్ ఎల్ఎన్ఐటి సమ్మిట్ 2కే26 నేడు ఘనంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26 నుండి 28, 2026 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడనున్న ఈ సమ్మిట్ సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు పారిశ్రామిక ఆలోచనలకు వేదికగా నిలుస్తోంది. ప్రముఖ పరిశ్రమల నిపుణులు ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవ కార్యక్రమం కె. నరేంద్ర, సీనియర్ డైరెక్టర్ & సైట్ లీడర్, సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మాట్లాడుతూ ఇన్నోవేషన్ సమ్మిట్‌లు ఇంజినీర్లకు తమ సామర్థ్యాలను తదుపరి స్థాయికి తీసుకెళ్లే విస్తృత అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. విద్యను ఇలాంటి ప్రాయోగిక కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధం చేయవచ్చని తెలిపారు. వి. నాగవీర్, సీఈఓ సీసీసీ, సాంకేతిక పరిజ్ఞాన పరిసరాలను వినియోగించుకొని అవకాశాల కోసం ఎదురుచూడకుండా స్వయంగా అవకాశాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పి. రామరాజు, హెడ్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్చర్ యుకేబీఎఫ్ఎస్ఐ క్లయింట్, టీసీఎస్, హ్యాకథాన్‌లలో పాల్గొనడం ద్వారా సవాళ్లను స్వీకరించే తపన, పట్టుదల పెంపొందుతుందని, అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. నర్రా సురేష్, డీసీ హెడ్, విజాగ్, ఇన్ఫోసిస్, రాబోయే సంవత్సరాల్లో తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని వాటి సాధనలో కట్టుబడి ఉండాలని విద్యార్థులకు సూచించారు. సత్యేంద్ర పసలపూడి, ఫౌండర్ ఌ సీఈఓ, చాట్4ఈడీ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి అవసరమైన 7 సీలు కమ్యూనికేషన్, క్రియేటివిటీ, కలబొరేషన్, క్యూరియాసిటీ, క్రిటికల్ థింకింగ్, కమిట్‌మెంట్, క్యారెక్టర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ, ఈ సమ్మిట్ విద్యార్థుల్లో ఆలోచనాత్మక సంస్కృతిని పెంపొందించి వారికి విస్తృత అవకాశాలను అందిస్తుందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మరియు ఈ కార్యక్రమ కన్వీనర్ డా. అంజి రెడ్డి సమ్మిట్ లక్ష్యాలును వివరించారు. వైస్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మరియు సెక్రటరీ ఌ కారెస్పాండెంట్ కె. శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మిట్ మొదటి రోజు బూట్ క్యాంప్ మరియు అధికారిక ప్రారంభోత్సవంతో ప్రారంభమై, రెండవ రోజు ఐడియా పిచింగ్ మరియు ప్రోటోటైప్ అభివృద్ధి, మూడవ రోజు తుది మూల్యాంకనాలతో ముగుస్తుంది. ఈ కార్యక్రమాన్ని సమ్మిట్ కన్వీనర్లు ప్లేస్‌మెంట్స్ డీన్ జి. ప్రకాశ్‌బాబు మరియు ఐఐసి డీన్ డా. వసంత్ కె.వై. కార్యక్రమ నిర్వహణను చూస్తుండగా . హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ మరియు అధ్యాపకులు సహకరిస్తున్నారు. ఈ సమ్మిట్‌లో ప్రధాన ఆకర్షణగా నేషనల్ హ్యాక్థాన్ 2.0 అనే 48 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించబడుతోంది. ఇందులో గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్యం ఌ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ ఌ బ్యాంకింగ్, రిటైల్ మరియు తయారీ రంగాల్లో డిజిటల్ మరియు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులు కృషి చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 850 మంది పాల్గొనేవారు ఈ సమ్మిట్‌కు నమోదు చేసుకుని తమ వినూత్న ఆలోచనలు మరియు ప్రోటోటైపులను సమర్పిస్తున్నారు. ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు మొత్తం 4 లక్షల నగదు బహుమతులను ప్రకటించారు. దీంతో ఎల్ఎన్ఐటి సమ్మిట్ -- 2ఖ26 ప్రాంతంలో అత్యంత ప్రోత్సాహకరమైన మరియు ప్రభావవంతమైన విద్యార్థి ఆవిష్కరణ కార్యక్రమంగా నిలుస్తోంది తెలిపారు.

ఆంధ్రప్రభ

# లెండిలో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్ ఎల్ఎన్‌టి 2026







డెంకాడ, ఫిబ్రవరి 26(ఆంధ్రప్రభ): లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ఐఈటీ)లో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ సమ్మిట్ - ఎల్ఎన్ఐటి సమ్మిట్ 2026 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 26 నుండి 28, వరకు మూడు రోజులపాటునిర్వహించబడనున్న ఈ సమ్మిట్ సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు, పారిశ్రామిక ఆలోచనలకు వేదికగా నిలుస్తోంది.ప్రముఖ పరిశ్రమల నిపుణులు ముఖ్య అతిథులుగా ప్రారంభోత్సవ కార్యక్రమం సీనియర్ డైరెక్టర్ అండ్ సైట్ లీడర్, సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కె. నరేంద్ర మాట్లాడుతూ ఇన్నోవేషన్ సమ్మిట్‌లు ఇంజినీర్లకు తమ సామర్థ్యాలను తదుపరి స్థాయికి తీసుకెళ్లే విస్తృత అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. విద్యను ఇలాంటి ప్రాయోగిక కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధం చేయవచ్చని తెలిపారు. వి నాగ వీర్,సీఈఓ-సీసీసీ, సాంకేతిక పరిజ్ఞాన పరిసరాలనువినియోగించుకొని అవకాశాలకోసం ఎదురుచూడకుండా స్వయంగా అవకాశాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పి. రామరాజు, హెడ్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్చర్ - యుకేబీఎఫ్ఎస్ఐ క్లయింట్, టీసీఎస్, హ్యాకథాన్‌లలో పాల్గొనడం ద్వారా సవాళ్లను స్వీకరించే తపన, పట్టుదల పెంపొందుతుందని, అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. నర్రా సురేష్, డీసీ హెడ్, విజాగ్, ఇన్ఫోసిస్, రాబోయే సంవత్సరాల్లో తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని వాటి సాధనలో కట్టుబడి ఉండాలని విద్యార్థులకు సూచించారు. సత్యేంద్ర పసలపూడి, ఫౌండర్ అండ్ సీఈఓ, చాట్4ఈడీ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి అవసరమైన 7 సీలు కమ్యూనికేషన్, క్రియేటివిటీ, కలబొరేషన్, క్యూరియాసిటీ, క్రిటికల్ థింకింగ్, కమిట్‌మెంట్, క్యారెక్టర్ ,ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ, ఈ సమ్మిట్ విద్యార్థుల్లో ఆలోచనాత్మక సంస్కృతిని పెంపొందించి వారికి విస్తృతంఅవకాశాలను అందిస్తుందని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ,ఈ కార్యక్రమ కన్వీనర్ డా. అంజి రెడ్డి సమ్మిట్ లక్ష్యాలును వివరించారు. వైస్ చైర్మన్ పి. శ్రీనివాసరావు, సెక్రటరీ అండ్ కారెస్పాండెంట్ కె. శివరామకృష్ణ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.సమ్మిట్ మొదటి రోజు బూట్ క్యాంప్ , అధికారిక ప్రారంభోత్సవంతో ప్రారంభమై, రెండవ రోజు ఐడియా పిచింగ్, ప్రోటోటైప్ అభివృద్ధి, మూడవ రోజు తుది మూల్యాంకనాలతో ముగుస్తుంది. ఈ కార్యక్రమాన్ని సమ్మిట్ కన్వీనర్లు ప్లేస్‌మెంట్స్ డీన్ జి. ప్రకాశ్‌బాబు , ఐఐసి డీన్ డా. వసంత్ కె.వై. కార్యక్రమ నిర్వహణను చూస్తుండగా హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్, అధ్యాపకులు సహకరిసున్నారు. ఈ సమ్మిట్‌లో ప్రధాన ఆకర్షణగా నేషనల్ హ్యాక్లైడ్ 2.0 అనే 48 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించబడుతోంది. ఇందులో గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్యం అండ్ ఇన్సూరెన్స్, ఫైనాన్స్ అండ్ బ్యాంకింగ్, రిటైల్ ,తయారీ రంగాల్లో డిజిటల్ , సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులు కృషి చేస్తున్నారు.దేశవ్యాప్తంగా సుమారు 850 మంది పాల్గొనేందుకు ఈ సమ్మిట్‌కు నమోదు చేసుకుని తమ వినూత్న ఆలోచనలు, ప్రోటోటైపులను సమర్పిసున్నారు. ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు మొత్తం రూ.4 లక్షల నగదు బహుమతులను ప్రకటించారు. దీంతో ఎల్ఎన్ఐటి సమ్మిట్ - 2కె26 ప్రాంతంలో అత్యంత ప్రోత్సాహకరమైన, ప్రభావవంతమైన విద్యార్థి ఆవిష్కరణ కార్యక్రమంగా నిలుస్తోంది.

ఈనాడు
epaper.eenadu.net

# యువతరం జోష్

జొన్నాడ లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్‌లో సందడిది. శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆటపాటలతో విద్యార్థినులు అలరించారు.

– న్యూస్‌టుడే, డెంకాడ



సంప్రదాయ



సినీ గేయానికి డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

Date : 28/02/2026 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo : 01

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# లెండిలో జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్

ప్రజాశక్తి-డెంకాడ

లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్ ఎల్ఎన్ఐటి26 కార్యక్రమం శుక్రవారం రెండో రోజు కొనసాగింది. సమ్మిట్‌లో సాంకేతిక ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో 35 బృందాలు గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్య, బీమా, ఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్, తయారీ రంగాలకు సంబంధించిన సమస్యలపై చర్చించాయి. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎస్ టెక్నాలజీస్, కీన్నా పొల్యూషన్ సంస్థ నిపుణులు మెంటర్లుగా, మూల్యాంకనకర్తలుగా వ్యవహరించారు. డాక్టర్ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ బి.వి.రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్ తమ్మినేని హరిబాబు, బి.అంజిరెడ్డి, సమ్మిట్ కన్వీనర్లు జి.ప్రకాశ్‌బాబు, కెవై వసంత్ పాల్గొన్నారు.

Date: 2026-02-28, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

# లెండిలో 2వ రోజు జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్ ఎల్ఎస్ఐటి 26





డెంకాడ, ఫిబ్రవరి 27(ఆంధ్రప్రభ): లెండి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న ఎల్ఎన్ఐటి-సమ్మిట్ 2కె26 2వ రోజు శుక్రవారం సాంకేతిక పోటీలు, ఆవిష్కరణ ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహ భరితంగా కన్నుల పండువగా సాగింది.ఈ సందర్భంగా హాక్ ట్రైడ్ 2.0 అనే 48 గంటల హాక్ ఛాలెంజ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇందులో 35 బృందాలు గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్యం, బీమా, ఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్ , తయారీ రంగాలకు సంబంధించిన సమస్యలపై సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ సమాజాన్ని శక్తివంతం చేసే డిజిటల్ సాధనాలు, వ్యవసాయ సరఫరా శ్రేణిని సులభతరం చేయడం, చిన్న రైతులకు ఆర్థిక చేర్పు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఎస్ టెక్నాలజీస్, సి సి సి, కీన్నా సొల్యూషన్స్ సంస్థల నిపుణులు మెంటర్లుగా, మూల్యాంకనకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి డా. రామ రాజు పూసపాటి అధ్యక్షత వహించి, వినూత్న, సామాజిక ప్రయోజనాలున్న పరిష్కారాలను సమగ్రంగా పరిశీలించారు.

మెక్-ఈ ఎల్-క్రానిక్ ఇన్నోవేషన్ ఎక్స్పోలో విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాజ సమస్యలకుపరిష్కారాలుగా రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. బెంగళూరుకు చెందిన టెసోల్వ్ సెమీకండక్టర్స్ సంస్థకు చెందిన జి. తమ్మి రాజు, వై. రామ కృష్ణం నాయుడు ప్రదర్శనలను మూల్యాంకనం చేశారు. స్టార్టప్ ఐడియాథాన్‌లో డ్రోన్ టెక్నాలజీ, ఆరోగ్య రంగంలో ఏఐఅండ్ ఎం ఎల్ విని యోగాలు, విద్యా సాంకేతికత, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో వినూత్న ఆలోచనలు ప్రతిపాదించబడ్డాయి. బయో రెడ్ ల్యాబ్స్‌కు చెందిన బాల యెల్లపంతుల , మెటాఇంట్రోస్పెక్ వ్యవస్థాపకుడు, ఐఐఎం విశాఖ పట్నం పూర్వ విద్యార్థి ప్రపూర్ణ ఇల్లాపాణి మూల్యాంకన కర్తలుగా పాల్గొన్నారు. సాంకేతిక స్పాట్ ఈవెంట్లు, ర్యా పిడ్ క్విజ్‌లు , 54 బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు సమ్మిట్‌కు మరింత ఉత్సాహాన్ని తీసుకు వచ్చాయి. కళా శాల ప్రిన్సిపాల్ డా. వి.వి. రామా రెడ్డి, కార్యదర్శిఅండ్ కరస్పాండెంట్ కె. శివ రామ కృష్ణ, వైస్ చైర్మన్ పి. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సి ఫాల్స్ డా. హరి బాబు తమ్మినేని, డా. వి. అంజి రెడ్డి, సమ్మిట్ కన్వీనర్లు జి. ప్రకా శ్ బాబు (డీన్ ప్లేస్‌మెంట్స్), డా. వసంత్ కె.వై (ఐఐసీ డీన్), అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు కార్యక్ర మంలో పాల్గొన్నారు. రెండవ రోజు కార్యక్రమాలు సమ్మిట్ యొక్క ఆవిష్కరణ, వ్యాపార స్ఫూర్తి గ్రామీణ మార్పు పట్ల ఉన్న నిబద్ధతను మరింత బలపరిచాయి.



ఈనాడు
epaper.eenadu.net

# భావి ఇంజినీర్లు..

# నవ్య ఆవిష్కరణలు

ప్రాజెక్టు: ■ కళాశాల: ➡ విద్యార్థులు: ❖ ప్రయోజనం..: ✪

న్యూస్‌టుడే, డెంకాడ: ఇంజినీరింగ్ విద్యార్థులు సృజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ప్రాజెక్టులు తయారుచేసి ప్రతిభ చాటారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను రూపొందించి భళా అనిపించారు. డెంకాడ మండలం జొన్నాడ వద్ద గల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన 'ప్రాజెక్ట్ ఎక్స్పో' ఇందుకు వేదికైంది. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు.



■ : ఫ్లోటిక్స్ రెస్క్యూ బోటు
➡ : విట్(అమరావతి)
❖ : మణికరణ్, రాహుల్, కార్తిక్, సృజన (ఈసీఈ ద్వితీయ సంవత్సరం)
✪ : సముద్రం, నదుల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు, ఆపద సమయాల్లో ఈ బోటు ఉపయోగపడుతుంది. ఫైబర్ గ్లాస్, రైజిన్, హార్డ్‌వేర్ పరికరాలైన ఈఎస్‌పీ-32, లోరా, జీపీఎస్ సెన్సార్, ట్రాన్స్‌మీటర్ రిసీవర్, చేతి వాచ్, ఫ్లగ్ తదితరాలతో ఆరు నెలల పాటు శ్రమించి దీన్ని తయారు చేశారు. రూ.7 వేలు ఖర్చయిందని, బయట మార్కెట్‌లో దీని ధర రూ.40 వేలు వరకు ఉంటుందని విద్యార్థులు తెలిపారు.



■ : స్మార్ట్ విలేజ్ ➡ : లెండి ఇంజినీరింగ్, జొన్నాడు(డెంకాడ) ❖ : గౌతమ్, సోనిత, డానియల్, దీపిక(ఈసీఈ తృతీయ సంవత్సరం) ✪: సాంకేతికతను ఉపయోగించి ప్రాజెక్టులను తయారు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో అభ్యున్నయ డిజిటల్ హబ్ కింద 10 లక్షల గ్రామాలను డిజిటల్, స్మార్ట్ విలేజ్‌లుగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించింది. ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ ద్వారా అన్ని వివరాలు అందుబాటులో ఉండేలా నమూనా పల్లెను తీర్చిదిద్దారు.



■ : ఎలక్ట్రిక్ గోకాట్ రేసింగ్ వాహనం
➡ : లెండి కళాశాల, జొన్నాడ(డెంకాడ)
❖ : శశాంక్, భార్గవ్, శ్రీను, సాయి, ధీరజ్, హాసిని(మెకానికల్ ద్వితీయ సంవత్సరం)
✪ : ఈ కారు రేసింగ్, షికారుకు ఉపయోగపడుతుంది. 48 వాట్ల డీసీ హెచ్‌పీ మోటార్, 3000 ఆర్‌పీఎం(చక్రాల వేగం), నాలుగు బ్యాటరీలు ఉపయోగించి రూపొందించారు. ఇందుకు రూ.లక్ష వరకు ఖర్చయినట్లు విద్యార్థులు తెలిపారు. ఒకసారి ఛార్జింగ్ పెడితే.. గంటకు 35 కి.మీ. వేగంతో 20 కి.మీ. వరకు వెళ్తుందని చెబుతున్నారు.



■ : స్మార్ట్ గార్డ్ బస్సు ➡ : ఎస్ఎస్ఆర్ఐటీ, విశాఖపట్నం ❖ : దినేష్, జాష్మి వర్షిత(ఈసీఈ)
✪ : ట్రావెల్, సాధారణ బస్సుల్లో ప్రమాదాలను అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి దీన్ని తయారుచేశారు. డ్రైవర్ సీటు వద్ద ఎల్‌సీడీ, ప్రయాణికుల వద్ద ఓఎల్ఈడీ ప్రొజెక్టర్లను అమర్చుతారు. వాహనంలో ఏ లోపం లేకుండా ఉంటేనే బస్సు బయల్దేరుతుంది. గ్యాస్ లీకైనా, ఏదైనా ప్రమాదం జరిగినా బస్సు ఆటోమేటిక్‌గా ఆగి తలుపులు తెరుచుకుంటాయి. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా సమీపంలోని పోలీస్‌స్టేషన్, ఫైర్ స్టేషన్, ఆసుపత్రులకు సమాచారం వెళ్తుంది.

సాక్షి

# 'లెండి'లో ఇన్నోవేషన్ సమ్మిట్



ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన

**డెంకాడ:** మండలంలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్ రెండో రోజు శుక్రవారం ఆలోచనాత్మకంగా, ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. హ్యాక్థాడ్ 2.0 పేరిట 48 గంటల హ్యాక్ చాలెంజ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇందులో 35 బృందాలు గ్రామీణ ఆవిష్కరణలు, ఆరోగ్య, బీమా, ఫైనాన్స్, బ్యాంకింగ్, రిటైల్, తయారీ రంగాలకు సంబంధించిన సమస్యలపై సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాయి. గ్రామీణ సమాజాన్ని శక్తివంతం చేసే డిజిటల్ సాధనాలు, వ్యవసాయ సరఫరా శ్రేణిని సులభతరం చేయడం, చిన్నతరహా రైతులకు ఆర్థిక చేయూత కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇన్నోవేషన్ ఎక్స్‌పో..లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాజ సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. స్టార్టప్ ఐడియాథాన్‌లో డ్రోన్ టెక్నాలజీ, ఆరోగ్య రంగంలో ఏఐ, ఎంఎల్ వినియోగాలు, విద్యా సాంకేతికత, గ్రామీణ అభివృద్ధి రంగంలో వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ తమ్మినేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధ్యాపకులు


Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# సృజనాత్మకత, ఆలోచనలకు వేదిక

**డెంకాడ, న్యూస్‌టుడే:** సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, పారిశ్రామిక ఆలోచనలకు ఇన్నోవేషన్ సమ్మిట్ వేదికగా నిలుస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. డెంకాడ మండలం జొన్నాడ వద్దగల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్(ఎల్ఎన్ఐటీ-2026) గురువారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరగనుండగా.. తొలిరోజు సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ కె.నరేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజినీర్లు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది చక్కని వేదిక అన్నారు. సంస్థ సీఈవో వి. నాగవీర్ మాట్లాడుతూ యువత కోర్సు లు పూర్తి చేశాక అవకాశాల కోసం చూడకుండా, స్టార్టప్‌లతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కార్యదర్శి కె.శివరామకృష్ణ, ప్రిన్సిపల్ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, సమ్మిట్ కన్వీనర్లు అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు



విద్యార్థిని నృత్య ప్రదర్శన

Date : 27/02/2026 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo : 02